


RNI.NO.APTEL/2023/87681

# పబ్లిక్ రూల్

తెలుగు వార్తా దినపత్రిక



అనకాపల్లి | సంపుటి 02 | సంచిక 256 | 08 ఫిబ్రవరి 2025 | వెల -1 | పేజీలు -8

## ఫిబ్రవరి 24 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు... 28న బడ్జెట్!

ఈసారి 15 రోజుల పాటు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

తొలి రోజున ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం

ఈ నెల 27న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ

సభకు పూర్తి సబ్జెక్టుతో సిద్ధమై రావాలని మంత్రులకు చంద్రబాబు సూచన

అమరావతి



2

### స్వర్ణాంధ్ర-2047 ప్రణాళికకు చేయూతనివ్వండి

# నూతన సాంకేతికత – ఆవిష్కరణలు అందించండి

### నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ బేరీని కోరిన సీఎం చంద్రబాబు

### రాష్ట్రంలో అవకాశాలు - ఆకాంక్షలపై ప్రజంటేషన్




అమరావతి

వన్ ఫ్యామిలీ... వన్ ఏఐ ప్రొఫెషనల్ – వన్ ఎంట్రప్రెన్యూర్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా స్వర్ణాంధ్ర %-% 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించామని, దీనికి కేంద్ర సాయం అవసరమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ బేరీతో అన్నారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయాలనికి వచ్చిన సుమన్ బేరీకి... ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అవకాశాలను, అభివృద్ధి ఆకాంక్షలను ముఖ్యమంత్రి వివరించారు. 2 ఆవిష్కరణలు – సాంకేతికత అందించడం, నూతన విధానాల అమలుకు తోడ్పడటంలో నీతి ఆయోగ్ సహకారాన్ని ఈ సందర్భంగా కోరారు. ఏపీ ప్రతీ ఏటా 15 శాతం వృద్ధి రేటు సాధించి 2047 కల్లా 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను నెలకొల్పేందుకు,

## ప్రధాని మోదీని కలిసిన అక్కినేని కుటుంబం

ప్రధాని నరేంద్ర మోదీని కలిసిన అక్కినేని ఫ్యామిలీ

పార్లమెంట్‌కు వెళ్లిన నాగార్జున దంపతులు, చైతూ, శోభిత

పార్లమెంట్‌లో దిగిన ఫొటోలు బయటకు రావడంతో నెట్టింట వైరల్



2

## ర్యాంకులు ఎవరినీ ఎక్కువ చేయడానికి కాదు...

ఎవరినీ తక్కువ చేయడానికి కాదు: సీఎం చంద్రబాబు

మంత్రులకు ర్యాంకులు ప్రకటించిన సీఎం చంద్రబాబు

ప్రథమ స్థానంలో ఫరూఖ్... చివరిస్థానంలో వాసంశెట్టి సుభాష్

చంద్రబాబుకు 6వ ర్యాంకు

తాను కూడా మెరుగుపడాల్సి ఉందని అంగీకరించిన చంద్రబాబు

అమరావతి

ఏపీ మంత్రుల పనితీరు ఆధారంగా నిన్న సీఎం చంద్రబాబు ర్యాంకింగ్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో సీఎం చంద్రబాబుకు 6వ స్థానం లభించింది. ఈ క్రమంలో నేడు చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంత్రులకు దిశానిర్దేశం చేశారు. తాను కూడా మెరుగుపడాల్సి ఉందని నిజాయతీగా అంగీకరించారు.




2

## వైసీపీలో చేరిన మాజీ మంత్రి శైలజానాథ్

శైలజానాథ్ కు పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన జగన్

జగన్ నాయకత్వంలో పని చేయడానికి సిద్ధంగా ఉన్నానన్న శైలజానాథ్

కూటమి ప్రభుత్వం హామీలను అమలు చేయడం లేదని విమర్శ

అమరావతి

కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి సాకే శైలజానాథ్ వైసీపీలో చేరారు. పార్టీ అధినేత జగన్ సమక్షంలో ఆయన వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. శైలజానాథ్ కు వైసీపీ కండువా కప్పి పార్టీలోకి జగన్ సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మీడియాతో శైలజానాథ్ మాట్లాడుతూ... జగన్ నాయకత్వంలో పని



2

## ఆర్థిక మోసాలకు చెక్ పెట్టేందుకు ఆర్‌బీఐ కీలక నిర్ణయం!

భారత బ్యాంకుల వెబ్ డొమైన్ ఇక బ్యాంక్.ఇన్

నాన్ బ్యాంకింగ్ ఆర్థిక సంస్థలకైతే ఫిన్.ఇన్ డొమైన్

ఏప్రిల్ నుంచి బ్యాంక్.ఇన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం

బ్యాంకులు, ఆర్థిక సంస్థలపై నమ్మకాన్ని పెంచే ఉద్దేశంతోనే ఈ నిర్ణయమన్న ఆర్‌బీఐ గవర్నర్

2

ఢిల్లీ

## ఈ నెల 10 నుంచి ప్రధాని మోదీ ఫ్రాన్స్, అమెరికా పర్యటన

ఫిబ్రవరి 10 నుంచి 13 వరకు మోదీ విదేశీ పర్యటన

12 వరకు ఫ్రాన్స్‌లో పర్యటించనున్న మోదీ

12, 13 తేదీల్లో అమెరికాలో పర్యటన

అమెరికా

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ నెల 10వ తేదీ నుంచి ఫ్రాన్స్, అమెరికాల 2




## మల్లికార్జున ఖర్గేతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ

భేటీలో పాల్గొన్న భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, మహేశ్ కుమార్ గౌడ్

పీసీసీ కార్యవర్గంపై చర్చించిన నేతలు

గజ్వేల్‌లో నిర్వహించబోయే ఎస్సీ వర్గీకరణ సభకు ఖర్గేకు ఆహ్వానం

తెలంగాణ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో భాగంగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ పీసీసీ కార్యవర్గంతో పాటు పలు అంశాలపై ఖర్గేతో చర్చించారు. ఎస్సీ వర్గీకరణ, 2



# నూతన సాంకేతికత - ఆవిష్కరణలు అందించండి

తద్వారా 42 వేల డాలర్ల తలసరి ఆదాయానికి అందరూ చేరుకునేలా ప్రయత్నిస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. నీతి ఆయోగ్ మద్దతు ఉంటే రాష్ట్రం మరింత ముందుకు వెళ్తుందని... వికసిత్ భారత్ 2047 సాధనలో ఏపీ మోడల్ స్టేట్‌గా ఉంటుందని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేయగా, కేంద్రానికి %-% రాష్ట్రానికి ఇది అనుకూల సమయమని, అభివృద్ధికి ఎంతో ఆస్కారముందని... ఇందులో నీతి ఆయోగ్ భాగస్వామ్యం కూడా కచ్చితంగా ఉంటుందని సుమన్ బేరీ అన్నారు.

సర్ణాంధ్ర-2047'పైనే ఫోకస్

ఆర్థిక వృద్ధి, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమలు, సుస్థిరత... ప్రధానాంశాలుగా స్వర్ణాంధ్ర-2047పై ప్రధానంగా దృష్టిపెట్టామని ముఖ్యమంత్రి అన్నారు. మానవాభివృద్ధి-ఉత్తమ పాలన అంశాల్లో గ్లోబల్ లీడర్‌గా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలని భావిస్తున్నామని చెప్పారు. అయితే రాష్ట్రం కొన్ని సవాళ్లను ఎదుర్కొంటోందని... అందులో ముఖ్యంగా రాష్ట్ర విభజన వల్ల రెండు రాష్ట్రాల మధ్య తలెత్తిన ఆర్థిక వివాదాలు ఇప్పటికీ పరిష్కారం కాకపోవడం, రాష్ట్ర ఆదాయానికి గ్రోత్ ఇంజిన్ వంటి హైదరాబాద్‌ను కోల్పోవడం, ఏపీ పూర్తిగా వ్యవసాయ ఆధారిత రాష్ట్రం కావడం, గత ప్రభుత్వం ఐదేళ్ల పాటు మూలధన వ్యయంపై నిర్లక్ష్యం చూపడం, మౌలికవసతులను కల్పించకపోవడం... వంటివి ఉన్నాయని చెప్పారు.

సవాళ్లు ఎదురైనా సాధిస్తాం

పాలనలో పలు అడ్డంకులు తలెత్తినా రాష్ట్రానికి ఉన్న అనుకూలతలతో అన్ని విధాలా బలోపేతం చేసేందుకు శ్రమిస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. ఏపీ దేశంలో 3వ అతిపెద్ద తీర ప్రాంతం కలిగి ఉండటం, పోర్టులు-రైల్వే-హైవేలతో అతిపెద్ద కనెక్టివిటీ, 3 ఇండస్ట్రియల్ కారిడార్లు, తూర్పు-ఆగ్నేయాసియాకు గేట్ వే కావడం, పునరుత్పాదకత విద్యుత్, డేటా టెక్నాలజీలో పెట్టుబడులను ఆకర్షించడం ఏపీకి ప్రధాన సానుకూలాంశాలుగా తెలిపారు.

రాష్ట్రంలో 3 గ్రోత్ హబ్‌లు

దేశంలోని 4 గ్రోత్ హబ్‌లో ఒకటిగా ఉన్న విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్ (వీఈఆర్)తో పాటు తిరుపతి - అమరావతిని రీజినల్ గ్రోత్ హబ్‌లుగా మలిచేందుకు నీతి ఆయోగ్ సహకారం అందించాలని ముఖ్యమంత్రి కోరారు. బ్లూ ఎకానమీ, గ్రీన్ హైడ్రోజన్, ఏఐ డెవలప్మెంట్... గ్రోత్ ఇంజిన్లుగా గుర్తించామని అన్నారు. డేటా సేకరణ, బెస్ట్ ప్రాక్టీసెస్, స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్స్, ప్రైవేట్ పెట్టుబడులను ఆకట్టుకోవడం, ఎఫ్‌డీఐ, రిసోర్స్ మొబిలైజేషన్ తదితర విషయాల్లోనూ నీతి ఆయోగ్ కీలకపాత్ర పోషించాలనే ఆకాంక్షను ముఖ్యమంత్రి వెల్లడించారు. ఇందులో భాగంగా ప్రతి మూడు నెలకు సమీక్ష చేయాలన్నారు. ఇండస్ట్రియల్ కారిడార్లు, స్కిల్లింగ్ హబ్స్, స్మార్ట్ సిటీలు, మౌలిక వసతుల బలోపేతంలో ఏపీ ప్రభుత్వం - నీతి ఆయోగ్ కలిసి పనిచేయాలని ప్రతిపాదించారు. ఏపీ తీసుకున్న కీలక కార్యక్రమాలైన నదుల అనుసంధానం, పీ4 విధానం ద్వారా పేదరిక నిర్మాలన, 2047 విజన్‌లోని పది ప్రధాన సూత్రాల అమలుకు నీతి ఆయోగ్ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. 3 సీ పోర్టులు, 3 ఎయిర్ పోర్టులు ఉన్న తిరుపతి-చెన్నయ్-నెల్లూరును ట్రై సిటీగా తీర్చిదిద్దితే ఆ ప్రాంతం అభివృద్ధిలో దూసుకువెళ్తుందని అన్నారు.

కారు దగ్గరకు వెళ్లి మరీ వీడ్కోలు హైదరాబాద్‌లో తాను అభివృద్ధి చేసిన జినోమ్ వ్యాలీలో ఇప్పుడు 700 కంపెనీలు కార్యకలాపాలు సాగిస్తున్నాయని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఇదే స్ఫూర్తితో అత్యుత్తమ పాలసీలను ఏపీలో అమలు చేయాలనేది తమ విధానమని ముఖ్యమంత్రి చెప్పారు. 2029 కల్లా రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న డీజిల్ బస్సుల స్థానంలో 11 వేలకు పైగా ఈవీ బస్సులను ప్రవేశ పెట్టాలని భావిస్తున్నట్టు, అలాగే రాష్ట్రంలోని అన్ని బస్ స్టేషన్లపైనా రూఫ్ టాప్ సోలార్ పవర్ యూనిట్లు ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నామని చెప్పారు. సచివాలయానికి తొలిసారి వచ్చిన సుమన్ బేరీకి ఘనంగా స్వాగతం పలకడమే కాకుండా... సమావేశం అనంతరం ఆయన తిరిగి వెళ్లేటప్పుడు కారు దగ్గరకు వెళ్లి మరీ ముఖ్యమంత్రి

## ఫిబ్రవరి 24 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు... 28న బడ్జెట్!

ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 24 నుంచి జరగనున్నాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగంతో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు తెరలేవనుంది. ఈ నెల 27న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై అసెంబ్లీలో చర్చ చేపట్టనున్నారు.

ఈసారి అసెంబ్లీ సమావేశాలను మొత్తం 15 పని దినాల పాటు నిర్వహించాలనే యోచనలో కూటమి ప్రభుత్వం ఉంది. మొదటి రోజు బీఏసీ సమావేశం తర్వాత సభ జరిగే రోజుల సంఖ్యపై స్పష్టత రానుంది. ఇక, ఫిబ్రవరి 28న బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో, సభకు పూర్తి స్థాయి సబ్జెక్టుతో సిద్ధమై రావాలని సీఎం చంద్రబాబు మంత్రులకు స్పష్టం చేశారు.

## ప్రధాని మోదీని కలిసిన అక్కినేని కుటుంబం

ఢిల్లీ

అక్కినేని కుటుంబం ఈరోజు ప్రధాని నరేంద్ర మోదీని కలిసింది. ప్రధానిని కలవడానికి నాగార్జున, అమల, కొత్త జంట నాగచైతన్య, శోభిత ధూళిపాళ్ల పార్లమెంట్‌కు వెళ్లారు. ఈ భేటీలో వారు అక్కినేని బయోగ్రఫీపై వస్తున్న పుస్తకం గురించి చర్చించినట్లు సమాచారం.

అటు, అక్కినేని కుటుంబం పార్లమెంట్ కు కూడా వెళ్లింది. వారు పార్లమెంటులో దిగిన ఫొటోలు బయటకు రావడంతో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా అవుతున్నాయి. ఇక ప్రధాని మోదీ తన మన్‌కీ బాత్ కార్యక్రమంలో ఇటీవల దివంగత నటుడు అక్కినేని నాగేశ్వరరావు గురించి మాట్లాడిన విషయం తెలిసిందే. భారతీయ సినిమాకు ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా ప్రధాని కొనియాడారు. దాంతో అక్కినేని ఫ్యామిలీ సోషల్ మీడియా వేదికగా మోదీకి ధన్యవాదాలు తెలుపుతూ పోస్టులు పెట్టిన సంగతి తెలిసిందే.

## ఆర్థిక మోసాలకు చెక్ పెట్టేందుకు ఆర్‌బీఐ కీలక నిర్ణయం!

పెరుగుతున్న ఆర్థిక మోసాలను అరికట్టేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. భారత బ్యాంకుల వెబ్ డొమైన్ ఇక నుంచి బ్యాంక్.ఇన్ కలిగి ఉండాలని, అలాగే నాన్ బ్యాంకింగ్ ఆర్థిక సంస్థలకైతే ఫిన్.ఇన్ డొమైన్ ఉండాలని సూచించింది.

డిజిటల్ చెల్లింపుల్లో మోసాలు పెరుగుతున్న వేళ... బ్యాంకులు, ఆర్థిక సంస్థలపై నమ్మకాన్ని పెంచే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. ఇందులో భాగంగానే బ్యాంకు డొమైన్లు ప్రత్యేకంగా ఉండాలన్న ఉద్దేశంతో బ్యాంక్.ఇన్ ప్రవేశపెడుతున్నట్లు పేర్కొన్నారు.

ఈ ఏడాది ఏప్రిల్ నుంచి బ్యాంక్.ఇన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు. ఆ తర్వాత ఫిన్.ఇన్ రిజిస్ట్రేషన్లు స్వీకరించనున్నట్లు గవర్నర్ చెప్పారు. ఇన్‌స్టిట్యూట్ ఫర్ డెవలప్‌మెంట్ అండ్ రీసెర్చ్ ఇన్ బ్యాంకింగ్ టెక్నాలజీ (ఐడీఆర్‌బీటీ) దీనికి రిజిస్ట్రార్‌గా వ్యవహరిస్తుంది.

అలాగే దేశంలో జారీ అయిన కార్డుల ద్వారా ఇతర దేశాలలో జరిగే లావాదేవీలకు అడిషనల్ ఫ్యాక్టర్ ఆఫ్ అథెంటికేషన్ (ఏఎఫ్ఏ)ను జోడించనున్నట్లు కూడా గవర్నర్ తెలిపారు. ఇతర దేశాల్లో మర్చంట్ ఉన్నప్పుడు సురక్షిత లావాదేవీలు నిర్వహించడానికి ఈ పద్ధతిని తీసుకొస్తున్నట్లు చెప్పారు.

# ర్యాంకులు ఎవరినీ ఎక్కువ చేయడానికి కాదు...

ఈ ర్యాంకులు విడుదల చేసింది ఒకరు గొప్ప, మరొకరు తక్కువ అనే ఉద్దేశంతో కాదని స్పష్టం చేశారు.

"ప్రజలు అపారమైన నమ్మకంతో 2024 ఎన్నికల్లో 93 స్ట్రైక్ రేట్ తో చారిత్రాత్మక తీర్పును ఇచ్చి గెలిపించారు. వారి ఆశల్ని, ఆకాంక్షల్ని నెరవేర్చేందుకు తొలిరోజు, తొలిగంట నుంచి ప్రయత్నం చేస్తున్నాం. గత ప్రభుత్వ పాలనలో విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు శాయశక్తులా కష్టపడుతున్నాం. పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్, అన్న క్యాంటీన్లు వంటి పథకాలతో సంక్షేమం అమలు చేస్తూనే... మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల సాధనతో అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నాం.

ఎదురవుతున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని సుపరిపాలనతో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తాం. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం. అయితే ఈ లక్ష్యాలను వేగంగా చేరుకోవాలంటే ప్రభుత్వంలో ఉన్న ప్రతి ఒక్కరూ కష్టపడాలి. టీమ్ వర్క్‌గా పని చేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలమని నేను విశ్వసిస్తాను. అసాధారణ, వేగవంతమైన పనితీరు చూపితే తప్ప... విధ్వంస రాష్ట్రంలో పునర్నిర్మాణ ఫలితాలను ప్రజలకు చూపలేం. అందుకే ఎప్పటికప్పుడు ప్రతి ఒక్కరు టీం స్పిరిట్ తో పనితీరుపై సమీక్షించుకుని పనిచేయాలన్నదే మా ఆలోచన. అందులో భాగంగానే ఫైళ్ల క్లియరెన్స్ లో మంత్రులకు ర్యాంకులు ఇచ్చాం.

ఫైళ్ల పరిష్కారంలో నిన్న విడుదల చేసిన ర్యాంకులు ఎవరినీ ఎక్కువ చేయడానికి కాదు... ఎవరినీ తక్కువ చేయడానికి కాదు. ఎవరు ఏ స్థానంలో ఉన్నారనేది చెప్పడం ద్వారా తమతో తాము పోటీ పడటంతో పాటు, ఒకరితో ఒకరు పోటీ పడి పనిచేయడానికి, పాలనలో వేగం పెంచేందుకు చేసిన ప్రయత్నమే ఇది. ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో నేను కూడా నా స్థానాన్ని మరింత మెరుగుపరుచుకోవాల్సి ఉంది.

'పీపుల్ ఫస్ట్' విధానంతో నేను, నా కేబినెట్ సహచర మంత్రులంతా పనిచేస్తున్నాము. లక్ష్యాల సాధనకు అడుగులు వేస్తున్నాము. గ్రామ స్థాయిలో చిరు ఉద్యోగి నుంచి సీఎం వరకు అంతా కష్టపడి సమిష్టిగా పనిచేస్తేనే ప్రజల సమస్యలు, కష్టాలు తీర్చి... సమస్యల సుడిగుండంలో ఉన్న రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టగలం. ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో శాఖల్లో అత్యున్నత ప్రతిభ చూపిస్తారని ఆశిస్తున్నాను" అని చంద్రబాబు వివరించారు.

# వైసీపీలో చేరిన మాజీ మంత్రి శైలజానాథ్

చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు. హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయడం లేదని విమర్శించారు. ప్రజల తరపున వైసీపీ పోరాడుతుందని అన్నారు. శైలజానాథ్ వైసీపీలో చేరిన సమయంలో ఆయనతో పాటు ఎంపీ మిథున్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అనంత వెంకట్రామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఇతర నేతలు ఉన్నారు. శైలజానాథ్ తో పాటు వచ్చిన వారిని జగన్ ఆప్యాయంగా పలకరించారు.

అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం నుంచి 2004, 2009లో కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యేగా శైలజానాథ్ గెలుపొందారు. ఉమ్మడి ఏపీలో మంత్రిగా పని చేశారు. 2022లో ఏపీసీసీ అధ్యక్షుడిగా కూడా వ్యవహరించారు.

## మల్లికార్జున ఖర్గేతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ

కుల గణన అంశాలపై వారి మధ్య చర్చ జరిగింది. తెలంగాణలో ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని నిర్ణయించినట్లు ఖర్గేకు వెల్లడించారు. సూర్యాపేటలో ఈ నెలలో నిర్వహించనున్న బీసీ కుల గణన బహిరంగ సభకు రాహుల్ గాంధీని ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. అలాగే ఎస్సీ వర్గీకరణకు సంబంధించి ఏప్రిల్‌లో గజ్వేల్‌లో సభ నిర్వహిస్తున్నామని, ఈ సభకు రావాలని ఖర్గేను ముఖ్యమంత్రి కోరారు.

# ఈ నెల 10 నుంచి ప్రధాని మోదీ ఫ్రాన్స్, అమెరికా పర్యటన

దేశాలలో పర్యటించనున్నారు. ఆయన విదేశీ పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఖరారు చేశారు. ఈ నెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు ఫ్రాన్స్‌లో, 12వ తేదీ నుండి [illegible] తేదీ వరకు అమెరికాలో పర్యటిస్తారని కేంద్ర విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడించారు.

ప్యారిస్‌లో జరిగే ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సదస్సులో పాల్గొనేందుకు ఈ నెల 10వ తేదీన ప్రధానమంత్రి మోదీ ఫ్రాన్స్‌కు బయలుదేరతారు. ఫ్రాన్స్ అధ్యక్షుడితో కలిసి ఏఐ యాక్షన్ కమిటీ సమావేశానికి ఆయన అధ్యక్షత వహిస్తారు. ఆ తర్వాత అక్కడి న్యూక్లియర్ ఎక్స్‌పెరిమెంటల్ రియాక్టర్‌ను ప్రధానమంత్రి పరిశీలిస్తారని విక్రమ్ మిస్రీ తెలిపారు.

12వ తేదీ సాయంత్రం ఆయన ఫ్రాన్స్ నుండి బయలుదేరి వాషింగ్టన్ చేరుకుంటారు. 13వ తేదీ ఉదయం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశమవుతారని సమాచారం. ఈ సందర్భంగా పలు అంశాలపై ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశముంది.

## జమ్మూకశ్మీర్ లో ఏడుగురు పాక్ చొరబాటుదారుల హతం

**కశ్మీర్ లో భారత భద్రతా బలగాలకు విజయం**

**చొరబాట్లకు యత్నించిన పాకిస్థాన్ ఉగ్రవాదులు**

**పాక్ ప్రయత్నాన్ని దీటుగా తిప్పికొట్టిన భారత సైన్యం**

జమ్మూకశ్మీర్

జమ్మూకశ్మీర్ లో భారత భద్రతా బలగాలకు భారీ విజయం చేకూరింది. సరిహద్దులో చొరబాట్లకు పాల్పడుతున్న ఏడుగురు పాకిస్థాన్ జాతీయులను భారత సైన్యం మట్టుబెట్టింది. వారిలో ఇద్దరు ముగ్గురు పాక్ సైనికులు ఉండొచ్చని సైన్యం భావిస్తోంది. ఫిబ్రవరి 5వ తేదీని పాక్ కశ్మీర్ సంఘీభావ దినంగా పాటిస్తోంది. ఈ సందర్భంగా భారత్ లో చొరబడేందుకు పాక్ ఉగ్రవాదులు ప్రయత్నించారు. జమ్మూకశ్మీర్ లోని పూంచ్ సెక్టార్ లో కృష్ణా ఘాటి వద్ద టెర్రరిస్టుల చొరబాటు యత్నాన్ని భారత జవాన్లు భగ్నం చేశారు. ఉగ్రవాదులు చొరబడేందుకు వీలుగా భారత సైన్యం దృష్టి మరల్చేందుకు పాక్ బోర్డర్ యాక్షన్ టీమ్ (బీఏటీ) కాల్పులకు తెగబడింది. ఓ భారత సైనిక పోస్టుపై కాల్పులు జరిపింది. ఈ కాల్పులను భారత సైన్యం దీటుగా తిప్పికొట్టింది. ఈ ఘటనలోనే ఏడుగురు పాకిస్థానీలు హతమయ్యారు. మృతుల్లో పలువురు అల్ బదర్ ఉగ్రవాద గ్రూపుకు చెందిన వారు ఉన్నట్టు భావిస్తున్నారు.

# అక్కినేని జీవితం ఒక పాఠం ఒక చరిత్ర అంటూ కొనియాడిన అనకాపల్లి ఎం.పీ



ఢిల్లీ ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ని ఢిల్లీ పార్లమెంట్ భవనంలో ప్రముఖ సినీనటులు అక్కినేని నాగార్జున కుటుంబ సభ్యులు భేటీ అయ్యారు.అనంతరం యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అక్కినేని నాగేశ్వర రావు శతజయంతి సందర్భంగా ఎ ఎన్ ఆర్ గురించి రాసిన హిందీ పుస్తకాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సి.ఎం రమేష్ మాట్లాడుతూ సినీ వినీలాకాశంలో ధ్రువ తారలా వెలిగిన గొప్ప నటుడు డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు అని యావత్ ప్రపంచం గర్వపడేలాగా అగ్ర కథానాయకుడిగా విరజిల్లిన తెలుగు తల్లి ముద్దుబిడ్డ అని ఆయన జీవితం ఒక పాఠం ఒక చరిత్ర ఎందరికో స్ఫూర్తిదాయకం అంటూ కొనియాడారు.గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారు కొన్నాళ్ళు క్రితం మన్ కీ బాత్ లో తెలుగు సినిమాకు ఆయన అందించిన సేవలు అసమానమైనవి అని ఆయన వారసత్వం అందరికీ స్ఫూర్తిదాయకం అని ఏఎన్ఆర్ గారిని ప్రత్యేకంగా గౌరవించారు అని గుర్తు చేశారు.ఉత్తరాంధ్ర మత్స్యకార యువకుడు నిజగాథ ఆధారంగా యువ కథానాయకుడు అక్కినేని నాగా చైతన్య గారు నటించిన తండేల్ సినిమా విడుదల సందర్భంగా గొప్ప విజయం అందుకోవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ గారు మరియు నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు కృష్ణదేవరాయులు గారు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా బత్తుల తాతయ్య బాబు జన్మదిన వేడుకలు

## పలు సేవా కార్యక్రమాలు చేసిన టిడిపి నేతలు












వడ్డాది ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా







జరిగాయి. వడ్డాది లోని ఆ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు అభిమానులు నాయకులు నడుమ ఎంతో సంబరంగా నిర్వహించారు. వడ్డాది టౌన్ టిడిపి అధ్యక్షుడు దొండ నరేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. భారీగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంచుకొని సంబరాలు చేయడమే కాకుండా వివిధ సేవా కార్యక్రమాలను చేపట్టారు. స్థానిక ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రిలో రోగులకు పళ్ళు రొట్టె పాలు పంపిణీ చేశారు. దేవాలయాలు చర్చిలు, మసీదులలో తాతయ్య బాబు పేరుతో ప్రత్యేక పూజలు జరిపించారు. అంతకుముందు అప్పలరాజుపురం వృద్ధాశ్రమంలో వి ఎస్ ఆర్ సేవా ట్రస్ట్ చైర్మన్ వడ్డీ సత్యరావు దొండ నరేష్ ఆధ్వర్యంలో వృద్ధులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి పరీక్షలు చేసి మందులను ఉచితంగా అందించారు. ఆపై అన్నదానం కూడా నిర్వహించారు. మాజీ ఉపసర్పంచ్ రెడ్డి శ్రీనివాసరావు, తలారి శంకర్, మండల యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సింగంపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ శోభా దేవిపై సస్పెన్షన్ వేటు



అనకాపల్లి ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

అనకాపల్లి జిల్లా ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ శోభాదేవుని సస్పెండ్ చేసినట్లుగా జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ కార్యాలయం నుంచి ఎన్టీఆర్ హాస్పిటల్ సూపరింటెంట్ శ్రీనివాసరావుకు గురు వారం ఉత్తర్వులు అందాయి.జిల్లా ఆసుపత్రిలో పలు చికిత్సల నిమిత్తం వైద్యులతో పాటు సిబ్బంది డబ్బులు వసూలు చేస్తున్నారని జిల్లా కలెక్టర్కు ఫిర్యాదులు అందిన మేరకు, గత నెల 25 వ తేదీన కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసారు. ఆపై విచారణ చేయగా వాస్తవమైన ని గ్రహించడంతో డాక్టర్ పై చర్యలకు ఆదేశాలు సంబంధిత శాఖ అధికారులకు చర్యలు తీసుకోమని ఎన్టీఆర్ సూపరింటెంట్ శ్రీనివాసరావుకు జిల్లా కలెక్టర్ విజయ్కృష్ణన్ ఆదేశాలు జారీ చేశారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ నిన్న డాక్టర్ శోభాదేవినీ సస్పెండ్ చేసినట్లుగా ఎన్టీఆర్ హాస్పిటల్స్ సూపరింటెంట్ శ్రీనివాసరావుకు సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

# అనకాపల్లి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 96 అక్రమ మద్యం బాటిల్లు స్వాధీనం



అనకాపల్లి,( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

అనకాపల్లి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 96 అక్రమ మద్యం బాటిల్లను పట్టణ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు,ఈ కేసులో అనకాపల్లి న్యూ కాలనీలో అతని ఇంటివద్ద యాదగిరి శ్రీనివాస్ సన్నాఫ్ లేట్ అప్పారావునీ అరెస్టు చేసామని ఎస్సై ఈశ్వరరావు తెలిపారు. ఎవరైనా అక్రమ మద్యాన్ని అమ్మితే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఈశ్వరరావు తెలిపారు




# పోలీసు సిబ్బంది సమస్యలు పరిష్కరించేందుకు "పోలీస్ గ్రీవెన్స్ డే" నిర్వహించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



అనకాపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

అనకాపల్లి జిల్లా పోలీసుశాఖలో వివిధ హెరీదాల్లో పని చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపిఎస్ తన కార్యాలయంలో "పోలీస్ గ్రీవెన్స్ డే" నిర్వహించి, సిబ్బంది నుండి విజ్ఞాపనలు స్వీకరించి, పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ రోజు జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమానికి పోలీసు సిబ్బంది,హెూమ్ గార్డ్స్ , జిల్లా పోలీసు కార్యాలయం నందు హాజరు అయి, వారి యొక్క అనారోగ్య, ఉద్యోగ, వ్యక్తిగత సమస్యలను జిల్లా ఎస్పీ గారికి విన్నవించుకోగా, ఎస్పీ వారి విన్నపములను పరిశీలించి, సానుకూలంగా స్పందించి, వాటిపై సత్వరమే తగు పరిష్కార చర్యలు తీసుకుంటామని పోలీస్ సిబ్బందికి భరోసా కల్పించారు.

ఆయా సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# హెల్మెట్లు ధరించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు: డిఎస్పీ కె శ్రావణి

అనకాపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించకపోవడం వల్లె యాక్సిడెంట్ లు ఎక్కువగా జరుగుతున్నాయని అనకాపల్లి సబ్ డివిజనల్ ఆఫీసర్ కె.శ్రావణి అన్నారు. హెల్మెట్లు ధరించకపోవడం వల్లే జిల్లాలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని డిఎస్పి శ్రావణి తెలిపారు. అనకాపల్లి పట్టణం గవరపాలెం సుంకరమెట్ట జంక్షన్ వద్ద






జాతీయం రహదారి భద్రత మాసోత్సవాల 2025 సందర్భంగా డీఎస్పీ శ్రావణి అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ అనకాపల్లి సుంకర మెట్ట జంక్షన్ నుండి నెహ్రూ నెహ్రూ చౌక్ జంక్షన్ వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో



అనకాపల్లి పట్టణ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ ఆధ్వర్యంలో పట్టణంలోని వాహనదారులు హెల్మెట్లు ధరించి ఈ ర్యాలీలో పాల్గొన్నారు.అనకాపల్లి పట్టణ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీఎస్పీ శ్రావణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్లు ధరించి వాహనాలు నడిపితే ప్రయాణాలు సాగుతాయని, ప్రతి ఒక్కరూ లైసెన్సులను తప్పనిసరిగా చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.విజయ్ కుమార్,ఎస్సైలు శేఖర్, ఏపీ మోటార్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు మరిశెట్టి శంకర్రావు,ఇందుపూడి మహేష్,కర్రి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినిపై సభ్యంగా ప్రవర్తించిన టీచర్ పై బాక్సో కేసు, అరెస్ట్

అనకాపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

స్కూల్ విద్యార్థిని పై అసభ్యంగా ప్రవర్తించిన టీచర్ పై ఫోక్ షో కేసు నమోదు చేసి అరెస్టు చేసి కోర్టుకు తరలించగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా శుక్రవారం తెలిపారు. ఆయన కథనం మేరకు బుచ్చయ్యపేట మండలం వడ్డాదిలో ఒక ప్రైవేట్ స్కూల్ లో ప్రైవేట్ క్లాస్ నిమిత్తం అదే స్కూల్ కి చెందిన 9 వ తరగతి విద్యార్ధిని స్కూల్ కి సుమారు 6 గంటలకు రాగా అదే స్కూల్లో పనిచేస్తున్నటువంటి మ్యాథ్స్ టీచర్ ద్వారపూడి గంగా ప్రసాద్ ఆ విద్యార్ధినిపై అసభ్యకరంగా ప్రవర్తించగా ఆ విద్యార్ధిని గట్టిగా అరవడంతో, ఆ టీచర్ పరారయ్యాడు.అమ్మాయి కేకలు విని స్కూలు ఆయా శివకుమారి విషయం తెలుసుకుని ఆ బాలిక తల్లిదండ్రులకు తెలియజేసింది. దీంతో ఆ తల్లిదండ్రులు పోలీసులు ఫిర్యాదు చేయగా మనతాధికారులు విచారణ జరిపి సదరు టీచర్ పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి కోర్టుకు తరలించారు. సదరు టీచర్ కు 14 రోజులు రిమండ్ విధించినట్లు ఎస్పీ తుహిన్ సిన్హా తెలియజేశారు. ఆ పై అక్కడ నుండి విశాఖపట్నం సెంట్రల్ జైల్ కి తరలించారు.

**విద్యార్థులకు అవగాహన సదస్సులు :**

టీచర్ ఉదంతం నేపథ్యంలో ఇకపై ప్రతి పాఠశాలలో, కాలేజీలలో బాలికలకు



విద్యార్థినిలకు గుడ్ టచ్ బాడ్ టచ్ అనే అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్థామని ఎస్పీ తెలిపారు.మరియు బాలికలు, అమ్మాయిలు మీద జరిగే నేరాలు" గురుంచి అవగాహన సదస్సలు నిర్వహించటం జరుగుతున్నదని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో ఉన్న అన్నీ స్కూల్, కాలేజీల నందు ఎవరైనా ఆకతయాలు తిరిగిన యెడల, అటువంటి వారి కోసం ప్రత్యేకంగా "షి టీమ్స్" మరియు "పోలీస్ సిబ్బంది ప్రత్యేకమైన వాహనాలుతో" తిరిగుతున్నాయని, అలాంటి వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# వడ్డాదిలో పలు పాఠశాలల్లో విద్యార్థిని లకు పలు చట్టాలపై అవగాహన కార్యక్రమం





చోడవరం( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

అనకాపల్లి జిల్లా చోడవరం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో గల బుచ్చయ్యపేట మండలం వడ్డాది లోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో మరోపక్క వడ్డాది జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థినిలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారంనాడు నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఫోక్స్ చట్టం, బాల్య వివాహాలపై అవగాహన, సైబర్ నేరాలు వివిధ రకాల క్యాన్సర్లపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఐసిడిఎస్, మహిళా పోలీసులు, ఏఎన్ఎంలు ,వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పలువురు శాఖ అధికారులు విద్యార్థులకు అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు. దీంతోపాటు వడ్డాది హై స్కూల్ నుండి జంక్షన్ వరకు బేటి బచావో బేటి పడావో పై అవగాహన కల్పిస్తూ విద్యార్థినిలతో ర్యాలీ నిర్వహించారు

# విజయవంతముగా ముగిసిన వైబ్రేంట్ డైట్ ఉత్సవాలు



అనకాపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

:దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజిరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్) కళాశాల నందు వైబ్రంట్ డైట్ 2కే 25 రెండవ రోజు ఉత్సవాలు ఘనంగా ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా గా విచ్చేసిన రేర్ అడ్మిరల్ మురళి మోహన్ రాజు న్. ఎం. , చీఫ్ స్టాఫ్ ఆఫీసర్(పీ %ఁ% ఏ), భారతీయ నావికా దళం, మరియు గౌరవ అతిథి కెప్టెన్ న్. ధీరజ్, ఐ ఎన్. స్. సర్కార్స్, భారతీయ నావికా దళం మరియు ఇంకొక గౌరవ అతిథి అదితి భావరాజు, ప్రముఖ చిత్ర నేపద్యా గాయని వారి






చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేశారు.ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. అర్.వైకుంఠ రావు గారు మాట్లాడుతూ టైం మేనేజ్మెంట్, ఉన్నత విద్య మరియు జీవితం లో ఉన్నత శిఖరాలను ప్రతి విద్యార్థి అధిరోహించాలని సూచించారు.

అనంతరం కళాశాల ఛైర్మన్. శ్రీ దాడి రత్నాకర్ గారు మాట్లాడుతూ నూతన జాతీయ విద్య విధానం 2020 లో అనేక సంస్కరణలు తీసుకొచ్చారని అనగా ఒకే సమయంలో వివిధ విభాగాల్లో అనేక కోర్సుల్లో అభ్యసించి దాని ద్వారా డిగ్రీ లో పట్టా పొందవచ్చు అని తెలియచేశారు. అలాగే అకాడమిక్ క్రెడిట్స్ గురించి వివరిస్తూ విద్యార్థులు వారి యొక్క సమయనను సారంగా తెలుసుకోవచ్చు అని చెప్పారు మరియు సాంకేతిక రంగం లో ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ ఎంతో అభివృద్ధి చెందింది అని డ్రోన్ టెక్నాలజీ ద్వారా వైద్య శస్త్ర చికిత్సలో అవయవాలు ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశం కు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా జరుగుతుంది అని , క్వాంటమ్ కంప్యూటింగ్, డీప్ టెక్నాలజీ వంటి కోర్సులు ప్రాముఖ్యత గురించి వివరించారు.తమ కళాశాల విద్యార్థులు సాధించిన ఉద్యోగాలను గురించి తెలియచేశారు. ముఖ్య అతిథి అయిన శ్రీ మురళీ మోహన్ రాజు గారు మాట్లాడుతూ దాడి ఇన్స్టిట్యూట్ విద్యా రంగం లో నాణ్యత తో కూడా విద్యని , కేజీ నుంచి పిజి వరకు విద్యని అందిస్తున్నారని, ప్రతి విద్యార్థి కి జీవితం లో ఒక లక్ష్యం ఉండాలని – ఆ లక్ష్యం కోసం నిరంతరం కృషి చేయాలని అలాగే సమాజం కోసం సేవ చేయాలని సూచించారు, గౌరవ అతిథి అయిన శ్రీ న్. ధీరజ్ గారు మాట్లాడుతూ , చీఫ్ అడ్మిరల్ అయిన మురళి మోహన్ రాజు గారు ఒక నావల్ ఆర్కిటెక్చర్ అని, నావికా దళ యుద్ధం లో వీరమరణం చెందిన వారి కుటుంబాలకు ఆదుకొని నూతన గృహాలను ఏర్పాటు చేయబోతున్నారు అని తెలియచేశారు. అలాగే జీవితం లో భవిష్యత్తు గురించి తీసుకొనే మంచి నిర్ణయాలు మీ జీవిత మలుపు కు కారణం అవుతుందని, తాను కూడా అనకాపల్లి వాస్తవ్యుడు అని , దేశానికి సేవ చేయాలని నిర్ణయమే ఈ రోజు కెప్టెన్ స్థాయిలో నిలబెట్టింది అని విద్యార్థులు కు తెలియచేశారు.అలాగే ప్రతి విద్యార్థి కి మూడూ ముఖ్య విషయాలు ను గుర్తుంచుకోవాలని అనగా 1. సంప్రదాయాలు 2. స్నేహం %ఁ% 3. పట్టుదల – నిరంతర కృషి ఉండాలని సమయాన్ని వృధా చేయకూడదు అని తెలియ చేశారు. కళాశాల చైర్మన్ గారి గురించి మాట్లాడుతూ అయనక్ ఒక గొప్ప సేవ నాయకుడు ,విద్య వేత్త అని ఆయన అధ్వర్యంలో లో అనకాపల్లి జిల్లా లో దాడి విద్యా సంస్థలు విద్య రంగలో ఎన్నో సేవలను అందిస్తున్నాయి. దాడి ఇన్స్టిట్యూషన్స్ నైతిక విలువలు, నైపుణ్యం తో కూడిన ఒక ఎడ్యుకేషనల్ హబ్ గా మార్చిన ఘనత ఆయనకే సాధ్యమని అభినందించారు.చివరిగా గౌరవ అతిథి శ్రీ అదితి భావరాజు గారు మాట్లాడుతూ దేశ రక్షణ లో రక్షణ శాఖ సేవలు వర్ణన అతీతం అని అలాగే విద్యను , తల్లిదండ్రులు నీ గౌరవివరించలని, జీవితంలో ఏ కష్టం వచ్చిన తల్లిదండ్రులు మాత్రమే మే వెంట నిలబడతారు , కాలం చాలా విలువైనది అని – గడిచిన కాలం తిరిగి రాదు అని ప్రతి క్షణాన్ని సంతోషం గా మలచుకోవాలి విద్యార్థులకు సూచించారు.. ఈ కార్యక్రమం లో విబ్రెంట్ డైట్ కన్వీనర్ శ్రీమతి డా. కె. సుజాత గారు, వైస్ ప్రిన్సిపాల్ డా. గణేష్ ప్రసాద్ రెడ్డి గారు, డీన్ అడ్మిన డా. కె. స్.ఈశ్వర రావు గారు, డీన్ అకడమిక్స్ ఎ. కృష్ణ నాగ్ గారు మరియు వివిధ విభాగ అధిపతులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీలకు పెద్దపీట..

**గత వైసిపి పాలనలో మైనార్టీ వర్గానికి తీవ్ర నష్టం..**

**ముస్లిం మైనార్టీ సలహాదారులు షరీఫ్ వెల్లడి..**

**సమావేశంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్ ఏ మస్తాన్..**

**రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ తాజ్.. ఎమ్మెల్యే షాజహాన్ భాషతో షరీఫ్ భేటీ..**

మదనపల్లి ( **పబ్లిక్ రూల్** ప్రతినిధి)





రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు పెద్దపీట వేస్తుందని మైనార్టీ సలహాదారులు షరీఫ్ అన్నారు. శుక్రవారం హార్సిలీ హిల్స్ లోని గవర్నర్ బంగ్లాలో షరీఫ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 9 నెలల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో ముస్లిం మైనార్టీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని చెప్పారు. ఎక్కడ కూడా మత ఘర్షణలు జరగకుండా శాంతిభద్రతలు కాపాడారని తెలిపారు. పార్లమెంటులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వల్లే వక్ఫ్ బోర్డు బిల్లు ఆగిపోయిందన్న విషయాన్ని ముస్లింలు గుర్తించాలని సూచించారు. ముస్లిం ఓట్లతో గద్దెనెక్కిన గత వైసిపి ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు సంబంధించి ఎలాంటి అభివృద్ధి చేయలేదని మండిపడ్డారు. తమ వర్గాన్ని అన్ని విధాలుగా నష్టం చేశారని ఆగ్రహం చెందారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తమ వర్గాన్ని ఓట్లు కోసమే వాడుకున్నారని, వారి సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించినట్లు ఆరోపించారు. పార్టీ కోసం కష్టపడిన ముస్లిం మైనార్టీ నాయకులకు సముచిత స్థానం వస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్ ఏ మస్తాన్, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ తాజ్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే షాజహాన్ భాషతో ప్రత్యేకంగా భేటీ.. మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్



భాషతో రాష్ట్ర మైనార్టీ సలహాదారులు షరీఫ్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వీరిద్దరూ ముస్లిం మైనార్టీల అభివృద్ధి,సంక్షేమంపై ప్రత్యేకంగా చర్చించారు. ముఖ్యంగా రాష్ట్రంలో వక్ఫ్ బోర్డ్ భూముల పరిరక్షణ గురించి మాట్లాడుకున్నారు.

# రామసముద్రం వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడిగా..

## మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కేశవరెడ్డి...

**పార్టీకి తిరిగి వైభవం తీసుకొస్తారన్న నమ్మకంతో...**

**కేశవరెడ్డిని పార్టీ అధ్యక్షులుగా నియమించిన ఎంపీ మిథున్ రెడ్డి.**









**మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి..**

**పార్టీ సమన్వయకర్త నిసార్ అహ్మద్,**

**మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి..**

**కేశవరెడ్డి నియామకంతో వైసీపీలో నూతన ఉత్సాహం..**

రామసముద్రం **(నిఘా సూర్య)**



రామసముద్రం మండల వైఎస్సార్సీపీ అధ్యక్షులుగా మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కేశవరెడ్డిని నియమించారు. ఈ మేరకు కేశవరెడ్డిని వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులుగా నియమిస్తూ శుక్రవారం పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. వైయస్సార్సీపి ఆవిర్భావం నుండి రామసముద్రం మండలం ఆ పార్టీకి కంచుకోటగా ఉంది. గత మూడుసార్లు జరిగిన ఎంపీ, ఎమ్మెల్యే,స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్సిపికి అత్యధిక మెజార్టీని మండల ప్రజలు కట్ట పెట్టారు. ఇప్పుడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తిరిగి రామసముద్రం మండలంలో వైయస్సార్సీపీకి ఆదరణ తగ్గకూడదని పార్టీ అధిష్టానం భావించింది. ఇందుకు పార్టీకి రథసారథిగా మంచి వ్యక్తిని నియమించాలని గత రెండు నెలలుగా ముమ్మర ప్రయత్నం చేసింది. రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త నిసార్ అహ్మద్, మాజీ ఎమ్మెల్సీ బి నరేష్ కుమార్ రెడ్డి, ఇతర ముఖ్య నాయకులు రామసముద్రం వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులుగా కేశవరెడ్డిని నియమించాలని భావించారు. ఈయనకు రామసముద్రం మండలంలో మంచి అనుచర వర్గం, సన్నిహితులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో స్నేహ సంబంధాలు ఉన్నాయి. పార్టీ కోసం తన సొంత డబ్బులను ఖర్చు చేసి కార్యకర్తలకు అండగా ఉంటారని భావించిన అధిష్టానం కేశవరెడ్డిని మండల పార్టీ అధ్యక్షులుగా నియమించారు. ఇతని నియామకం పట్ల రామసముద్రం వైసీపీలో నూతన ఉత్సాహాన్ని నింపింది. పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు కేశవరెడ్డి నియామకంపై హర్షం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామసముద్రం మండలంలో వైసీపీని బలోపేతం చేస్తూ తిరిగి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యకర్తకు ఏ సమస్య వచ్చినా తాను ముందు ఉంటానని చెప్పారు. తనను పార్టీ అధ్యక్షులుగా నియమించినందుకు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, నిసార్ అహ్మద్, నరేష్ కుమార్ రెడ్డిలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# చెంబకూరులో వైసిపి నాయకులు సిహెచ్ ప్రకాష్ రెడ్డి..

## నూతన గృహప్రవేశానికి హాజరైన..

**నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త నిసార్ అహ్మద్..**



రామసముద్రం **(నిఘా సూర్య)**

రామసముద్రం మండలం, చెంబుకూరులో వైసిపి నాయకులు డాక్టర్ సిహెచ్ ప్రకాష్ రెడ్డి నూతన గృహప్రవేశానికి నియోజకవర్గ సమన్వయకర్త నిసార్ అహ్మద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శుక్రవారం ఎంతో అట్టహాసంగా ప్రకాష్ రెడ్డి నూతన గృహప్రవేశాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి నిసార్ అహ్మద్ తో పాటు వైఎస్ఆర్ సీపీకి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సిహెచ్ ప్రకాష్ కుటుంబ సభ్యులు నిసార్ అహ్మద్ కు ఘన స్వాగతం పలికి నూతన గృహంలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు కేశవరెడ్డి, జడ్పిటిసి సిహెచ్ రామచంద్రారెడ్డి, పార్టీ నాయకులు ఎస్ ఏ కరీముల్లా, గట్టు చంద్ర, సర్పంచు సుబ్బారెడ్డి, కొమ్ము నారాయణస్వామి, టక్ కృష్ణప్ప, మునిశేఖర్, కొత్తపల్లి మహేష్, చిప్పిలి మల్లికార్జున రెడ్డి, రెడ్డి వీరే గౌడు, సర్దార్ భాష తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో మంత్రి ఆనం సుడిగాలి పర్యటన

## ఈనెల 9న ఆత్మకూరులో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు

### హాజరుకానున్న మంత్రులు ఫరూక్, నారాయణ, బీసీ జనార్ధన్ రెడ్డి, సవిత, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,

ఆత్మకూరు **(నిఘా సూర్య)**

హాజరుకానున్న మంత్రులు ఫరూక్, నారాయణ, బీసీ జనార్దన్ రెడ్డి, సవిత, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు మంత్రుల పర్యటన, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు దిశా నిర్దేశం చేసిన మంత్రి ఆనం ఆత్మకూరు పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న బీసీ బాలికల గురుకుల పాఠశాల ప్రారంభోత్సవానికి సంబంధించి ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి బీసీ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులతో ముఖాముఖి, విద్యార్థులతో కలిసి మంత్రుల సహపంక్తి భోజనాలు, పాత్రికేయుల సమావేశానికి సంబంధించిన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి బాలికల తరగతి గదులు, వసతి గదులు, భోజనశాల, వంటగది, ఫర్నిచర్ మొదలైన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి టిడ్కో గృహ సముదాయాలకు సంబంధించి రాష్ట్రంలోనే మొట్టమొదటి రామాలయం ఆత్మకూరు టిడ్కో కాలనీలో ఏర్పాటు... భూమి పూజకు ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి ఆత్మకూరులో నూతనంగా నిర్మించనున్న పంచాయతీరాజ్ అతిథి గృహ భవనానికి సంబంధించి శంకుస్థాపన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఆత్మకూరులో ప్రారంభానికి ముస్తాబైన ఆర్ అండ్ బి అతిథిగృహాన్ని సందర్శించి, ప్రారంభోత్సవ ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి ఆయా శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మంత్రుల పర్యటన, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేయాలి : మంత్రి ఆనం రామనారాయణరెడ్డి





# ఎన్డీయే పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి : ఎమ్మెల్యే సత్యానందరావు

**ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యానందరావు,వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీ గణేష్ కుమార్**



రావులపాలెం**(నిఘా సూర్య)**

తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల తెలుగుదేశం,జనసేన,భాజపా కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని రావులపాలెం మండలం వెదిరేశ్వరం గ్రామ హైస్కూల్ లో జరిగిన ఎన్నికల ప్రచారంలో పట్టభద్రులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అభ్యర్థించారు.వెదిరేశ్వరం గ్రామంలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు పోలుపర్తి వెంకట గణేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యల పట్ల అవగాహనతో పాటు సేవాగుణం ఉన్న వ్యక్తి పేరాబత్తుల రాజశేఖర్ ను మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మనకి ఇచ్చారని తెలిపారు.పట్టభద్రుల సమస్యలపై తన గళాన్ని శాసన మండలలో వినిపించే రాజశేఖర్ ను అత్యధిక మెజారిటీ తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని సత్యానందరావు కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు,గుత్తుల పట్టాభి రామారావు,పాలూరి సత్యానందం,జక్కంపూడి వెంకటస్వామి,సయ్యపురాజు రామకృష్ణరాజు,తోట స్వామి,కాసా సాగర్,సరిపల్లి శ్రీనివాసరాజు,కంఠంశెట్టి శ్రీనివాస్,ముత్యాల బాబ్జీ,సాధనాల శ్రీను,చిట్టూరి శ్రీను,కొప్పిశెట్టి ప్రసాద్,దొడ్డిపట్ల నాగచంద్ర,కుడుపూడి గోవింద్,జాన్ కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిర్మూలనే లక్ష్యంగా పనిచేద్దాం

## జిల్లా కలెక్టర్ నాగరాణి.





భీమవరం:( పబ్లిక్ రూల్ ప్రతినిధి)
జిల్లాలో దశలవారీగా ప్లాస్టిక్ ను నిర్మూలించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ని హైదరాబాద్ ఏ.ఈ టెక్నాలజీ కంపెనీ ప్రతినిధులు కలిసి, ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా వారు తయారు చేసిన బయో ఎలైట్ ఉత్పత్తులను ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు కంపెనీ ప్రతినిధి కె.దిలీప్ వివరిస్తూ వాటర్ బాటిల్, వాటర్ గ్లాస్, లిక్కర్ గ్లాస్, స్ట్రా, వివిధ రకాల క్యారీ బ్యాగులు, వివిధ సైజుల్లో డస్ట్ బిన్ కవర్స్, రెస్టారెంట్లో, కర్రీ పాయింట్ లో వినియోగించే ఫుడ్ ప్యాకింగ్ డబ్బాలు, కర్రీ ప్యాకింగ్ కవర్స్, భోజనం ప్లేట్లు తదితరాలను మొక్కజొన్న కండి లోపలి భాగాన్ని వినియోగించి తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. మేము తయారుచేసిన ఉత్పత్తులు సుమారు నాలుగు నుండి ఐదు నెలల కాలంలో భూమిలో డీ కంపోస్ట్ అవుతాయని వివరించారు. శ్రీశైలం, కేరళ దేవాలయాల వద్ద వాటర్ బాటిల్స్ అమ్మకాలకు అనుమతులు లభించాయని, త్వరలో సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. కంపెనీ ప్రతినిధులు ప్రదర్శించిన వాటిని జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ స్వయంగా పరిశీలించి " డైక్లోరోఈథేన్ " ద్రావణంతో తనిఖీ చేయించడం జరిగింది. ప్లాస్టిక్ అయితే ఈ ద్రావణంలో ఉంచితే కరగవని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఒక వాటర్ బాటిల్ వాటర్ తో కలిపి ధర రూ.30/-లు ఉంటుందని, ఆరు నెలల వరకు ఆ బాటిల్ ని రీయూజ్ చేయొచ్చని తెలిపారు. ప్లాస్టిక్ వస్తువులతో పోలిస్తే వీటి ధర సుమారు 20 నుండి 30 శాతం అదనంగా వెచ్చించాల్సి ఉంటుందని ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో దశలవారీగా ప్లాస్టిక్ స్థానంలో ప్రత్యామ్నాయ వస్తువుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మొట్టమొదటిగా జిల్లా కలెక్టరేట్ లోని అన్ని కార్యాలయాల్లో ప్లాస్టిక్ బాటిల్స్ బుదులుగా స్టీల్ బాటిల్స్, స్నాక్స్ ప్లేట్స్, టీ త్రాగడానికి గాజు గ్లాసులు, స్టీల్ వాటర్ గ్లాసులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే ఫిబ్రవరి 1 నుండి భీమవరం పట్టణంలోని అన్ని టీ స్టాల్స్ లో, మద్యం షాపుల్లో ప్లాస్టిక్ టీ గ్లాసులు, వాటర్ గ్లాసులు, వివిధ వాణిజ్య అంగళ్ళల్లో క్యారీ బ్యాగులు నిషేధిస్తూ ప్రకటించడం జరిగిందని తెలిపారు. వేడివేడి పదార్థాలను ప్లాస్టిక్ గ్లాసులు, కర్రీ పాయింట్ లో వినియోగించే కవర్లు, హెూటల్స్ లో వినియోగించే ఫుడ్ ప్యాకింగ్ మెటీరియల్ కారణంగా లక్షలాదిమంది క్యాన్సర్ భారిన పడుతున్నారని పరిశోధనలో తేలిందన్నారు. ప్రజలలో ప్లాస్టిక్ ఎందుకు వినియోగించకూడదు, దానివల్ల ఎదురవుతున్న ఆరోగ్య, సామాజిక సమస్యలపై పూర్తి ఆలోచన చేసి అవగాహన ఏర్పాటు చేసుకోవాలని, తద్వారా మన పిల్లలకు కుటుంబానికి రక్షణగా నిలవాలని ఈ సందర్భంగా కోరారు. మనలో ఆలోచనా విధానం మారినప్పుడే ఏ కార్యక్రమమైనా విజయవంతంగా కొనసాగించగలమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్లాస్టిక్ ను నిరోధించడంలో చేయి చేయి కలపాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# అల్పాహారమునకు చేయూతనిచ్చిన దాతలు

హనుమాన్ జంక్షన్,( పబ్లిక్ రూల్ ప్రతినిధి)




హనుమాన్ జంక్షన్ లోనిస్థానిక అప్పనవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిబ్రవరి 5వ తారీఖు నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు పౌష్టికాహారమును ఏర్పాటు చేయడం జరిగింది. గరికపాటి చంటి గారు, వడ్డీ వాసవిగారు, లావేటి వేంకటేశ్వరరావు (దంటగుంట్ల)గారు మొదలగు గ్రామ పెద్దలు వారు 10 వేల రూపాయలను, పాఠశాలసిబ్బంది 10 వేల రూపాయలను ప్రధానోపాధ్యాయులు తోట పుష్పావతి గారికి అందించారు. ఎస్ఎంసి సభ్యులు విద్యార్థులకు అల్పాహారమును సమకూర్చుటకు ముందుకు వచ్చారు.

# సామూహిక ఎలుకల నివారణకు రైతులంతా సహకరించాలి

తాడేపల్లిగూడెం, ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



రైతులు ఎదుర్కొంటున్న ఎలకల సమస్య పరిష్కారానికి రైతులంతా సామూహిక ఎలుకల నివారణకు భాగస్వాములు కావాలని సర్పంచ్ బేతపూడి వెంకటలక్ష్మి వెంకటేశ్వరరావు కోరారు. తాడేపల్లిగూడెం మండలం కృష్ణయ్యపాలెంలో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమంలో భాగంగా శనివారం రైతులకు మందుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రైతులకు ఎలకల నివారణ మందులను అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు దేవల్ల వెంకట సుబ్బారావు, అగ్రికల్చర్ అసిస్టెంట్ ఆంజనేయులు పాల్గొన్నారు

# శరవేగంగా పార్కుల అభివృద్ధి

## జిల్లా కలెక్టర్ నాగరాణి.





భీమవరం( పబ్లిక్ రూల్ ప్రతినిధి)
భీమవరం పట్టణంలో శరవేగంతో పార్కుల అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ప్రధాన పార్కులో జరుగుచున్న పార్క్ అభివృద్ధి పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంయుక్తంగా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పార్కులో అభివృద్ధి పనులకు డిజైన్ చేసిన డ్రాయింగ్ ను పరిశీలించి, క్షేత్రస్థాయిలో జరుగుచున్న పనులను తనిఖీచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ భీమవరం పట్టణంలో ప్రజలను, ముఖ్యంగా పిల్లలను ఆహ్లాదకరంగా ఉంచేందుకు అవసరమైన ప్రదేశాలు ఏమీ లేకపోవడంతో ఆలోచన చేసి పట్నంలోని దాతల సహకారంతో భీమవరంలోని అన్ని పార్కులను దశలవారీగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా హౌసింగ్ బోర్డ్ లోని ప్రధాన పార్కును ఇప్పటికే రూ.10 లక్షలతో గ్రౌండ్ లెవెలింగ్, స్టేజ్ రీ మోడలింగ్, స్ట్రక్చర్స్ ఏర్పాటు పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఇంకా 20 లక్షల రూపాయలు విలువైన పనులను చేపట్టాల్సి ఉందని, ప్రధానాకర్షణగా నటరాజ విగ్రహం, రెండు గజిబాలు ఏర్పాటు చేయడానికి డిజైన్ లో పొందుపరచడం జరిగిందని వీటికి సుమారు మరో రూ.10 నుండి 15 లక్షల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. ఈ పార్కు అభివృద్ధికి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నిధులను సమకూర్చడం జరుగుచున్నదని వెల్లడించారు. ప్రభుత్వ వ్యయంతోనే అన్ని అభివృద్ధి పనులను చేపట్టడం కష్టమైనదని, ఆయా ప్రాంతాల ప్రజలు వారి ప్రాంతాభివృద్ధికి సహాయ సహకారాలను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇప్పటికే భీమవరం పట్టణంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, పనులు కొనసాగుతున్నాయని ఈ సందర్భంగా తెలిపారు. తొలుత హౌసింగ్ బోర్డ్ కాలనీలో సుమారు రూ.3 లక్షల రూపాయల వ్యయంతో హౌసింగ్ బోర్డ్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకున్న సిసి కెమెరాల మానిటరింగ్ ను పరిశీలించి, ఏ ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు, నైట్ విజన్ ఉంటుందా తదితర సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, భీమవరం మున్సిపాలిటీ సహాయ కమిషనర్ వెంకటేశ్వరరావు, హౌసింగ్ బోర్డ్ కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్.రామారావు, సెక్రటరీ జె.మధుసూదనరావు, ట్రెజరర్ సిహెచ్ వి ఎల్ సత్యనారాయణ, హౌసింగ్ బోర్డ్ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కంతేటి వెంకటరాజు, సెక్రటరీ కె.బాల వెంకటరత్నం, శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, స్థానిక పెద్దలు ఎస్.సూర్యనారాయణరాజు, ఎం.రాంప్రసాద్, వై వి ఎస్ అప్పారావు, ఎ.బంగారు రాజు, జె గాంధీ, కె.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ చదువుకు వెన్నుముక అయిన మాతా రమాబాయి గొప్ప మానవతా మూర్తి గన్నవరం జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి

గన్నవరం ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)





మాతా రమాబాయి అంబేద్కర్ 127 వ జయంతి గన్నవరం జడ్పీటీసీ కార్యాలయంలో జరిగిన సందర్భంగా గన్నవరం జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి మాట్లాడుతూ డా బి ఆర్ అంబేద్కర్ గారి చదువుకు వెన్నుముకగా మాత రామబాయి ఉన్నారని అన్నారు.మన కోసం,మన భవిష్యత్ కోసం తన కన్న పిల్లల్ని పోగొట్టుకొన్న మాతృమూర్తి రమాబాయి అని అన్నారు.మాతృత్వానికి నిలువెత్తు నిదర్శనం మాతా రమాబాయిఅని ఇప్పటి తల్లుల్లా స్వార్థం ఉండి ఉంటే భవంతుల్లో రాజ భోగాలు అనుభవిస్తూ ఉండేది మాతా రమాబాయి అన్నారు.కానీ ఈ దేశ అణగారిన వర్గాల కొరకు తను తన జీవితాన్నే కాక తన పిల్లల జీవితాల్ని కూడా కోల్పోవాల్సి వచ్చింది. త్యాగం అంటే మగ్జిమ్ గోర్కి వ్రాసిన "అమ్మ" నవలలోని " అమ్మ" పాత్ర కాదు తన కళ్ళ ముందరే కన్న బిడ్డలు చనిపోతున్న ఆకాశమంత దుకా?న్ని భూమాత లాగ దిగ మింగిన రామబాయి అన్నారు.ఆమే మహారాష్ట్రలోని సెంట్రల్ ఇండియాలోని కొంకణ్ ప్రాంతంలో "ధాబోల్" సమీపంలోని "వణంది" గ్రామంలో 1898 సంవత్సరం ఫిబ్రవరి 7 వ తేదీన జన్మించారు.1935 మే 27 న వారి దాదర్ రాజాగృహలో మరణించారు.ఆమే మరణించిన మానవలి జీవించి ఉన్ననాళ్ళు ఆమే జీవించే ఉంటుదని అన్నారు. ఈ కార్యక్రమంలో సురెడ్డి మాణిమ్మ గారు,ఉయ్యూరు పద్మ, జయ క్రియేషన్ అన్నవరపు జయ లక్ష్మి,ఈద పద్మ, నేతల మేరీగారు, ఉష,కునాపేరెడ్డి,రజిని నాగమణి గౌతమి, పూజిత, వైష్టనవి గారు తదితరులు పాల్గొన్నారు.

# రెండో రోజుకి చేరిన ఉల్కన్ జీ ఉత్సవాలు

తాడేపల్లిగూడెం, ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్)లో నిర్వహిస్తున్న ఉల్కన్ జీ కల్చరల్ ఫెస్ట్ 2కె25 కార్యక్రమం శుక్రవారం రెండో రోజుకి చేరుకుంది. విద్యార్థులు ఫన్నీ గేమ్స్ ఆడుతూ, స్వీయచిత్రాలు దిగుతూ సందడి చేశారు. లిటరేట్ అండ్ డిబెట్ క్లబ్ ఆధ్వర్యంలో హ్యాంగ్ మేన్, బృందావనం క్లబ్ ఆధ్వర్యంలో మట్టితో రకరకాల రంగుల బొమ్మల తయారీ, ఫోటోగ్రఫీ అండ్ పెయింటింగ్ ఆధ్వర్యంలో స్టిక్ స్మిత్, మెకానికల్ ఇంజనీరింగ్ క్లబ్, ఐ ఈఈఈ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్ రేస్ వంటి కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆయా పోటీల్లో గెలుపొందిన విజేతలకు నిర్వాహకులు బహుమతులతోపాటు మొక్కలను అందజేశారు. రకరకాల ఫన్నీ గేమ్స్ తోపాటు విద్యార్థులు స్వీయాచిత్రాలు దిగుతూ సందడి చేశారు. సాయంత్రం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. విద్యార్థులు వేదికపై నృత్యాలు చేస్తుండగా వేదిక ముందున్న తోటి విద్యార్థులు ఈలలు వేస్తూ కేరింతలు కొడుతూ సందడి చేశారు. పలువురు విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి రావటం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో డీన్ లు డాక్టర్ కె. హిమబిందు, డాక్టర్ జీబి.వీరేష్ కుమార్, అసోసియేట్ డీన్ డాక్టర్ తలారి రేష్మా,ఆచార్యులు సంతోష్ కుమార్, క్లబ్ కార్యదర్శులు ప్రశాంత్, శర్వాన్, తేజ, హర్ష, మారుతి, గాయత్రి, అర్చన, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండో స్టేడియం పనులు పరిశీలన

తాడేపల్లిగూడెం, ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



ఇండోర్ స్టేడియం పనులను ప్రభుత్వ విప్ , స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ శుక్రవారం పరిశీలించారు. ఆయన ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ తాడేపల్లిగూడెం లో ఎన్నడూ చూడని అభివృద్ధికి ప్రజలు చూస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం దోచుకోవడం దాచుకోవడమే లక్ష్యంగా పని చేసిందని చెప్పారు. గత ఐదు సంవత్సరాల్లో రాష్ట్ర అభివృద్ధి శూన్యం అన్నారు. ఒక్కసారి అవకాశం ఇవ్వండి అని, గద్దెనెక్కిన జగన్ ప్రభుత్వం ఈ ఐదు సంవత్సరాల్లో 20 సంవత్సరాల వెనకబాటుతనాన్ని చూసామని విమర్శించారు . అభివృద్ధి అంటే ఏమిటో ఈ ఐదేళ్లలో చూపిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో నిధులు కొరతగా ఉన్నా సరే ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామని చెప్పారు. ఒక పక్క రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తూ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని వివరించారు. కూటమి ప్రభుత్వంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గం అభివృద్ధిలో ముందంజలో ఉంటుందని తెలిపారు.

# కంబాల ఆర్థిక సహాయంతో గోపాలపురం నుండి ఇందుకూరుపేట రోడ్డుకు మోక్షం

## రోడ్డు నిర్మాణానికి కంబాల 50 వేలు రూపాయలు సహాయం

గోకవరం( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

గోపాలపురం నుండి ఇందుకూరుపేట వెళ్ళు రోడ్డుకు కంబాల శ్రీనివాసరావు ఆర్థిక సహాయంతో మోక్షం కలుగుతుంది. గోపాలపురం నుండి ఇందుకూరుపేట వెళ్ళు సుమారు మూడు కిలోమీటర్లు మేర గ్రావెల్ రోడ్ నిర్మాణానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు 50 వేలు రూపాయలు గ్రామస్తులకు అందజేశారు. ఇందుకూరు పేట నుంచి గోపాలపురం వెళ్ళు రోడ్డు పెద్ద, పెద్ద గోతులు పడి చాలా అద్వానంగా తయారైంది. ఈ రోడ్డులో ప్రయాణించడానికి వాహనదారులు, ప్రయాణికులు, ముఖ్యంగా రైతులు, ప్రజలు నిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులు గురించి గోపాలపురం గ్రామానికి చెందిన బలిజి బాబురావు ఆధ్వర్యంలో ఆయా గ్రామస్తులు కంబాల శ్రీనివాసరావు దృష్టికి తీసుకువచ్చారు. గ్రామస్తులందరూ స్వచ్ఛంగా రోడ్డు నిర్మించుకుంటామని, దానికి కావాల్సిన సహకారం అందించాలని కోరగా, స్పందించిన కంబాల శ్రీనివాసరావు అద్వాన రహదారి వల్ల గ్రామస్తులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులను గ్రహించి, వారికి నేనున్నానని రోడ్డు పనులు ప్రారంభించమని రోడ్డు నిర్మాణానికి 50 వేలు రూపాయలు ఆర్థిక సహాయం గోకవరం సీఎండీ కార్యాలయం వద్ద అందజేశారు. ఇంకా ఏ అవసరం ఉన్నా ముందు ముందు సహాయ, సహకారాలు అందిస్తానని భరోసా





ఇచ్చారు. ఇన్నాళ్లకు కంబాల శ్రీనివాసరావు వల్ల తమ రోడ్డు బాగుపడుతుందని, ఆయా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యుల బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, గ్రామస్తులు అడపా బ్రహ్మాజీ, సాయి బాబు, రాజు, సూరి బాబు, పల్లయ్య, కే. జయ, వీరవల్లి విష్ణు, చింతల బాబీ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీజీఎస్ పనితీరు ఆదర్శనీయం

## బోత్సావానా ప్రభుత్వ సలహాదారు అర్బన్ బసిమా దబుత

అమరావతి: ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

ఆర్టీజీఎస్ పనితీరు ఆదర్శనీయమని ఆఫ్రికా దేశాల్లో ఒకటైన బోత్సవానా దేశ ప్రతినిధులు ప్రశంసించారు. బోత్సావాన దేశ ప్రభుత్వ సలహాదారు అర్బన్ బసిమా దబుతా శుక్రవారం సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) కేంద్రాన్ని సందర్శించారు. ఆర్టీజీఎస్ ముఖ్య కార్యనిర్వహణాధికారి కె. దినేష్ కుమార్ ఆయనకు స్వాగతం పలికి, ఆర్టీజీఎస్ పనితీరు గురించి వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనల నుంచి ఆర్టీజీఎస్ వ్యవస్థ రూపుదిద్దుకుందని, అటు ప్రభుత్వానికి, ఇటు పౌరులకు మధ్య ఈ సంస్థ ఒక వారధిగా పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న మెరుగైన సేవలు అందించడంలో ఆర్టీజీఎస్ సాంకేతిక సహకారాన్ని అందిస్తుందని చెప్పారు. ప్రభుత్వంలోని వివిధ శాఖల మధ్య ఉన్న డేటా అనుసంధానం చేసి ఒక డేటా లేక్ ఏర్పాటు చేసి, ప్రభుత్వ సేవలను మరింత సరళతరం చేయడంలో ఈ సంస్థ దోహదపడుతోందని వివరించారు. డీప్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డ్రోన్స్ తదితర సాంకేతి సదుపాయలన్నీ ఉపయోగించుకోవడానికి ప్రత్యేక హబ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలు ఒకే చోట అన్ని సేవలు సులభంగా పొందేలా ప్రభుత్వం ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్‌ను అందిస్తోందని చెప్పారు. ఇందులో ప్రస్తుతం 161 సేవలు అందిస్తున్నామని, తదుపరి అన్ని రకాల సేవలు ఇందులోనే పౌరులు పొందేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. బోత్సవానా ప్రభుత్వ సలహాదారు బసిమా దబుతా మాట్లాడుతూ ఆర్టీజీఎస్ పనితీరు గురించి విని తాము ఈ కేంద్రాన్ని సందర్శించి స్వయంగా దీని పని తీరు తెలుసుకోవాలని వచ్చామన్నారు. ఈ సంస్థ పనితీరు అద్భుతంగా, ఆదర్శనీయంగా ఉందని చెప్పారు. తమ దేశంలో కూడా పౌరులకు మెరుగైన సేవలందించేలా ఈ తరహా వ్యవస్థ ఏర్పాటు చేసుకునే అంశాన్ని పరిశీలిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఆర్టీజీఎస్ డిప్యూటీ సీఈఓ మాధురి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ నామినేషన్ కార్యక్రమం పాల్గొన్న నరసరావుపేట శ్యాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు.





గుంటూరు ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

కృష్ణ-గుంటూరు జిల్లా కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గుంటూరు కలెక్టర్ కార్యాలయం నందు నామినేషన్ వేశారు ఈ కార్యక్రమనికి నరసరావుపేట శ్యాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు హాజరయ్యారు మరియు ఉమ్మడి కృష్ణ-గుంటూరు జిల్లాల శ్యాసనసభ్యులు మంత్రులు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# అన్నదాన వాహనాన్ని ప్రారంభించిన

## ఎమ్మెల్యే సత్యానందరావు -జనసేన ఇంచార్జ్ శ్రీనివాస్

%రావులపాలెం ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

నేను సైతం స్వచ్చంత సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత అన్నదాన వాహనాన్ని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ వాడపల్లి వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకోవడానికి నడచి వెళ్లే భక్తులకు ఈ అన్నదాన సదుపాయాన్ని ఏర్పాటు చేసిన సంస్థ సభ్యులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని సేవలను ప్రజలకు అందించాలని సత్యానందరావు కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుల



రామకృష్ణ, గుత్తుల రాంబాబు, తోట స్వామి, తాడి మోహన్ రెడ్డీ, సేవ సంస్థ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# నేడే వాసవి కన్యకా పరమేశ్వరి విగ్రహ ప్రతిష్ట

కె .కోటపాడు: ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)





శ్రీ విజయ గణపతి నగరేశ్వర సహిత వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ కలస ప్రతిష్ట మరియు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నేడు జరగనుంది. మండల వాసవి క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో తొలి రోజు గణపతి పూజ యాగశాల ప్రవేశం హెూమములు జరిగాయి శుక్రవారం క్షీరాధివాసము చండీ హెూమము చివరి రోజు శనివారం ఆలయ శిఖర కలశ ప్రతిష్ట కుంభ బలిహరణ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందని . అన్న సమారాధన కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. పురోహితులు గోరు గొంతు రమేష్ బాబు ఆధ్వర్యంలో పూజలు హెూమాలు జరుగుతున్నాయన్నారు.

# పోలీసు సిబ్బంది నుండి విజ్ఞాపనలు స్వీకరించి, పరిష్కారానికి చర్యలు చేపడతానన్న జిల్లా ఎస్పీ

విజయనగరం జిల్లా( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



విజయనగరం జిల్లా పోలీసుశాఖలో వివిధ హెూదాల్లో పని చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ ఫిబ్రవరి 7న జిల్లా పోలీసు కార్యాలయంలో "పోలీసు వెల్ఫేర్ డే" నిర్వహించి, సిబ్బంది నుండి విజ్ఞాపనలు స్వీకరించి, పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ గారు మాట్లాడుతూ – పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, పోలీసు సంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తానన్నారు. "పోలీసు వెల్ఫేర్ డే" నిర్వహించుటలో

భాగంగా పోలీసు సిబ్బంది ఒక్కొక్కరిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జిల్లా పోలీసు కార్యాలయంలోని తన చాంబరులోకి పిలిచి, వారి వ్యక్తిగత, వృత్తిపరమైన, శాఖాపరమైన సమస్యలను తెలుసుకొని, వారి నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. సిబ్బంది విజ్ఞాపనలు పరిశీలించిన జిల్లా ఎస్పీ, వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. పోలీసు సిబ్బంది తెలిపిన వ్యక్తిగత, శాఖాపరమైన సమస్యలను జిల్లా ఎస్పీ స్వయంగా నోట్ చేసుకొని, వాటి పూర్వాపరాలు పరిశీలించి, పరిష్కరించేందుకు త్వరితగతిన చర్యలు చేపడతానని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

# హెూంగార్డు కుటుంబ సంక్షేమానికి కృషి చేస్తామన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్

విజయనగరం జిల్లా( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



విజయనగరం జిల్లా పోలీసుశాఖలో హెూంగార్డుగా పని చేసి, ఇటీవల మరణించిన హెూంగార్డు కుటుంబానికి "చేయూత"ను అందించేందుకు హెూంగార్డు సిబ్బంది సమకూర్చిన ఒక్క రోజు డ్యూటీ అలవెన్సు చెక్ ను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ ఫిబ్రవరి 7న జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ – పోలీసుశాఖలో పని చేస్తూ ప్రమాదవసాత్తు లేదా ఆకస్మికంగా లేదా అనారోగ్యంతో మరణించిన హెూంగార్డు కుటుంబాలు అర్ధంతరంగా తమ కుటుంబంలో వ్యక్తిని కోల్పోయి, ఆర్థికంగా నష్టపోయిన సమయంలో వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకొనేందుకు హెూంగార్డ్సు స్వచ్చందం గా ముందుకు వచ్చి, ఒక్క రోజు డ్యూటీ అలవెన్సు మొత్తాన్ని ప్రోగు చేసి, వారి కుటుంబాలకు "చేయూత"గా అందజేయడం అభినందనీయమన్నారు. ఈ తరహా చర్యలు చేపట్టడం వలన పోలీసు ఉద్యోగుల్లో ఐకమత్యం పెరగడంతోపాటు, వారి కుటుంబాలకు అండగా ఉన్నామన్న భరోసా లభిస్తుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. విజయనగరం జిల్లాలో హెూంగార్డుగా ఎంపికై, స్టీలు ప్లాంట్ లో పని చేస్తున్న బి.జగదీశ్వర రావు అనారోగ్య కారణాలతో డిసెంబరు 13న మరణించగా, వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకొనేందుకు 'చేయూత'గా హెూంగార్డ్సు సమకూర్చిన ఒక్క రోజు డ్యూటీ అలవెన్సు రూ.3,25,890/- ల చెక్ ను వారి తల్లి అయిన బి.హైమావతి గార్కి జిల్లా ఎస్పీ పోలీసు కార్యాలయంలో అందజేసారు. కుటుంబ సభ్యుల్లో ఒకరికి హెూంగార్డుగా నియమించేందుకు, కుటుంబ సంక్షేమానికి కృషి చేస్తామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. ఈ కార్యక్రమంలో హెూంగార్డ్సు ఇన్చార్జ్ ఆర్ఐ ఆర్.రమేష్ కుమార్, డిపిఓ సూపరింటెండెంట్ ఎ.ఎస్.వి.ప్రభాకర రావు మరియు పోలీసు కుటుంబ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రివర్యులు గుమ్మిడి సంధ్యారాణి మంగళగిరి తెలుగుదేశం పార్టీ సెంట్రల్ కార్యాలయంలో ప్రజల ఫిర్యాదులు స్వీకరణ

మంగళగిరి( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



తెలుగుదేశం పార్టీ మంగళగిరి సెంట్రల్ కార్యాలయంలో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి గారు ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు తమ సమస్యలను మంత్రి గారికి తెలియజేశారు. ఆమె ప్రతి ఫిర్యాదును ఓపిగ్గా వినిపించి, తగిన పరిష్కార చర్యలు తీసుకోవడానికి అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై, తమ సమస్యలను ప్రస్తావించగా, మంత్రి గారు సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ప్రజలు మంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆమె చొరవను అభినందించారు.

# ఘనంగా శ్రీ దుర్గాలమ్మతల్లి ఆలయ ప్రారంభోత్సవం

కె. కోటపాడు:( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

దేవరాపల్లి మండలం , ముసిడిపల్లి గ్రామ పరిధి లో శుక్రవారం శ్రీ దుర్గా లమ్మ తల్లి దేవాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. భారత చైతన్య యువజన పార్టీ (బీ సీ వై)రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బోడె రామచంద్ర యాదవ్ ఆదేశాల మేరకు రాష్ట్ర బి సి వై పార్టీ సమన్వయ కర్త,అనకాపల్లి జిల్లా పార్లమెంట్ నియోజకవర్గ నాయకులు డా''నమ్మి అప్పలరాజు యాదవ్ చేతుల మీదుగా





శిలాఫలకం ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా డా''నమ్మి అప్పలరాజు యాదవ్ మాట్లాడుతూ బీసీవై రాష్ట్ర పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ స్వల్ప జ్వరంతో బాధపడుతున్నందున ఆయన ప్రతినిధిగా ఈ ఆలయ ప్రారంభోత్సవానికి రావడం జరిగిందని ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరగడం మనసుకి ఎంతో ఆనందదాయమని ఆయన అన్నారు. అనంతరం శ్రీ దుర్గాలమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు డా'' నమ్మి అప్పలరాజు యాదవ్ ని గజమాల,శాలువాతో సత్కరించి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర యాదవ సంఘం ప్రచార కార్యదర్శి లండ అప్పన్న యాదవ్,కె.కోటపాడు మండల యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు నంబారు అప్పారావు యాదవ్, మొల్లి గంగు నాయుడు యాదవ్, మరియు ముసిడిపల్లి శ్రీ దుర్గాలమ్మ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# 10 సంవత్సరాలుగా గాముకొండ గ్రామం కి తాగు నీటి సమస్య

కొయ్యూరు( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం కి చెందిన నడింపాలెం పంచాయితీ గాముకొండ గ్రామం కి తాగు నీటి సమస్య 10 సంవత్సరాలు నుండి ఇప్పటి కి కుడా సమస్యా గానె ఉండిపోయింది.గ్రామ ప్రజలు అందరూ ఊట నీరు నే తాగుతున్నారు , వర్షాకాలం వస్తే కాలవులు పారి కనీసం ఊట నీరు కూడా తెచ్చుకోలేని పరిస్థితుల్లో







గ్రామస్తులు ఉన్నారు.ఎన్ని ప్రభుత్వాలు మారిన ,తరాలు మారిన మా ఊరికి నీటి సమస్యా వెంటాడుతూనే ఉంది మరియు వాటర్ ట్యాంకర్ లేక ఇబ్బందులు పడుతున్నాము అని అధికారులను మరియు ప్రజాప్రతినిధులు మా సమస్యా ను పట్టించుకోండి.అని కోరుతున్నారు ఈ సమస్యా ను పరిష్కరించాలి అని కోరుతూ గ్రామస్తులు ,మురల దేవుడు, పనసల జోగురాజు ,దేవుడు పాల్గొన్నారు.

# పదవ తరగతిలోశత శాతం ఉత్తీర్ణతకు ప్రత్యేక శిక్షణ.

## ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు జి. శివానంద

కె.కోటపాడు: ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



మండలంలో మేడిచర్ల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల సమావేశంలో ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు జి .శివానంద మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతి కోసం మరియు పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత కోసం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పరీక్షలకు ఇంకా 37 రోజుల సమయం మాత్రమే మిగిలి ఉందని సమయం తక్కువ ఉండటంవలన ప్రతి విద్యార్థి విజయం సాధించే దిశగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని ప్రతి విద్యార్థి ఇంటికి అందరూ ఉపాధ్యాయులు ఫోన్ ద్వారా మరియు వాళ్ళ ఇళ్ల వద్ద వారి యొక్క పని తీరును తల్లిదండ్రుల వారిపై పెట్టిన శ్రద్ధ చూపడం గురించి తెలుసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ బి. ముత్యాల నాయుడు. పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా స్వామివారికి మహా పూర్ణాతి చక్ర స్నానం

## టెన్త్ క్లాస్ విద్యార్థులకు టాలెంట్ టెస్ట్, మహిళలకు ముగ్గులు పోటీల నిర్వహణ





గోకవరం( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

మండలంలోని తంటికొండ గ్రామంలో వెలిసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో 65వ దివ్య బ్రహ్మోత్సవాలలో భాగంగా ఐదవ రోజు స్వామివారు విశేష పూజలు అందుకున్నారు. ఉదయం విశ్వక్సేన పూజ పుణ్యాహవాచన%శీ% మహా పూర్ణాహుతి చక్రస్నానం ఘనంగా నిర్వహించారు.

దేవస్థాన మాజీ చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్నదొర సువర్ణ తులసి దంపతులచే అత్యంత వైభవంగా జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు కొండకు పోటెత్తారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మండల స్థాయిలో టెన్త్ క్లాస్ హై స్కూల్ విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మహిళలకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్లు పెద్దడా వెంకన్నదోర , బదిరెడ్డి బాబీ, బదిరెడ్డి రవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ మరియు మహిళా చట్టాలపై అవగాహన కల్పించిన టౌన్ ఎస్. ఐ లు ఆర్.శ్రీనివాస్ వెంకట కుమార్

కైకలూరు ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ వారు ఏలూరు డిఎస్పీ శ్రీ డి శ్రావణ్ కుమార్ యొక్క ఆదేశాలపై, కైకలూరు టౌన్ ఇన్స్పెక్టర్ కృష్ణ యొక్క ఆధ్వర్యంలో టౌన్ ఎస్. ఐ లు ఆర్.శ్రీనివాస్ వెంకట




కుమార్ లు మరియు వారి సిబ్బంది తో కలిసి ఆటపాక గవర్నమెంట్ హై స్కూల్ నందు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ గురించి అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు.ఆటపాక గ్రామంలో గవర్నమెంట్ హై స్కూల్ ను సందర్శించి, విద్యార్థినులకు గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించి మహిళా చట్టాలపై అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమం నిర్వహించారు.ఆకతాయి వేధింపుల నివారణతక్షణ సహాయం కోసం డయల్ 112 ఉపయోగించవచ్చని వివరించారు.సైబర్ నేరాలకు గురైతే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.సెంట్రల్ సైబర్ సెల్ ద్వారా సమస్య పరిష్కారం పొందవచ్చని తెలిపారు.చుట్టుపక్కల అసాంఘిక కార్యకలాపాల సమాచారం 95550351100 నంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపవచ్చు.సమాచారదారుల గోప్యతను కాపాడతామని హామీ ఇచ్చారు.చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు ప్రజల సహకారం కీలకమని తెలిపారు.సమాజ శ్రేయస్సుకు అందరూ బాధ్యతతో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాల ద్వారా ప్రజలలో నమ్మకం పెంచి, సురక్షిత సమాజ నిర్మాణంలో పోలీస్ వారి యొక్క బాధ్యతను అని కైకలూరు టౌన్ ఎస్ఐలు విద్యార్థిని విద్యార్థులకు అవగాహనను కల్పించినారు ఈ కార్యక్రమంలో ఆటపాక గవర్నమెంట్ హై స్కూల్ అధ్యాపకులు ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# గుండె సంబంధిత వ్యాధులపై అవగాహన పెంచుకోవాలి... డాక్టర్: శ్రీలక్ష్మి

కె.కోటపాడు, ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

గుండెపోటు, గుండె సంబంధిత వ్యాధులపై ప్రజలు అవగాహన చేసుకోవాలని మండల కేంద్రం కె .కోటపాడు 50 పడకల ఆసుపత్రి వైద్యులు శ్రీ లక్ష్మీ అన్నారు. శుక్రవారం ఉదయం స్టెమి గుండెకు భరోసాఅను కార్యక్రమం ను ఉద్దేశించి ఆసుపత్రిలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రజలు గుండె, చాతి సంబంధించి వ్యాధుల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రస్తుత



కాలంలో ఫలానా వయసువాళ్ళని కాకుండా చిన్నవారికి, పెద్దవారికి గుండెపోటు సమస్యలతో బాధపడుతున్నారని శ్రీ లక్ష్మీ అన్నారు . దీనిపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని, చాతిలో ఎలాంటి నొప్పి కలిగిన అది ఆ రోగికి ఒక గంటలోపు గోల్డెన్ అవర్ గా భావించాలని అన్నారు. ఎలాంటి గుండెకు సంబంధించిన సమస్యలు ఉన్న వెంటనే ఆసుపత్రికి తీసుకు వచ్చినట్లయితే నొప్పి మోతాదును బట్టి గుండెపోటు నిర్ధారణ అయితే తక్షణమే ఆరోగ్య కి ఉచితంగా 45 వేల రూపాయల ఇంజక్షన్ ఇచ్చి ప్రాణాలు కాపాడవచ్చునని శ్రీలక్ష్మి అన్నారు. చిన్నచిన్న నొప్పి కలిగినట్లయితే సంబంధిత డాక్టర్ల వద్దకు వచ్చి చికిత్స చేసుకున్నట్లయితే ప్రాణాలు కాపోడుకోవచ్చునని ఆమె విలేకరులకు తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో డాక్టర్స్ కోటేశ్వరరావు, ప్రశాంత్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# లుకేమియా వ్యాధితో బాధపడుతున్న విద్యార్థికి లక్ష ఆర్థిక సహాయం అందించిన చేయూత సంస్థ




కాకినాడ సిటీ ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

కాకినాడ సిటీ జగన్నాథపురంకి చెందిన 10వ తరగతి విద్యార్థి లుకేమియా వ్యాధితో బాధపడుతున్న సందర్భంగా వైద్య ఖర్చులు నిమిత్తం లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించిన చేయూత సంస్థ ప్రతినిధి రవికుమార్ ను వారి బృందాన్ని అభినందించిన కాకినాడ సిటి ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అనంతరం లక్ష రూపాయల చెక్కును ఇరువురు సమక్షంలో విద్యార్థి తండ్రికి అందచేశారు.. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా చేయూత సంస్థ అధ్యక్షురాలు సురభీ శారద, సైన్స్ విభాగ అధ్యక్షులు వినీల్, సభ్యులు చింతా పవన్ కళ్యాణ్, సియాదుల శ్రీమాన్ నారాయణ మాస్టారు, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు...

"PUBLIC RULE" Telugu Daily Printed, Published and owned by ADHIKARI JAGADEESWARARAO, D.No.12-97, Kovela Street, Ramalayam Veedhi, Vaddadi, Anakapalli, Visakhapatnam, Andhrapradesh-531026. Published at D.No.12-97, Kovela Street, Ramalayam Veedhi, Vaddadi, Anakapalli, Visakhapatnam, Andhrapradesh-531026. and Printed at Chaitanya Vaaradhi Printers, Do.No.2-99, Bharinikam, Paravada, Anakapalli, Visakhapatnam-531 021.